ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన (పీఎంసూర్యాఘర్) పథకం పై శిక్షణా కార్యక్రమం

అనంతపురం, సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
శ్రీయుత మిషన్ డైరెక్టర్ సార్ ఆదేశముల మేరకు ప్రధానమంత్రి సుర్యఘర్ (పీఎం సూర్యాఘర్) పథకం పై శిక్షణా కార్యక్రమం టీ యల్ యఫ్/స్లీప్ రిసోర్స్ పర్సన్లకు, పీఎం సూర్యాఘర్ లబ్ధిదారులకు మరియు మెప్మా సిబ్బంది కి తేది: 02.09.2025 న ఉదయం 10.00 గంటలకు న్యూ కౌన్సిల్ హాల్, అనంతపురం నగరపాలక సంస్థ నందు ముఖ్య అతిది గౌ. శ్రీ. దగ్గుపాటి వెంకటప్రసాద్ శాసనసభ్యులు అనంతపురం వారి అద్వర్యం లో నిర్వహించడం జరిగినది.

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన (పీఎంసూర్యాఘా) పథకం: ముఫ్ట్ బిజిలీ యోజన అనేది భారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తు అందించడానికి ఉద్దేశించిన ప్రభుత్వ పథకం. ఈ పథకాన్ని ఫిబ్రవరి 15, 2024న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలు తమ పైకప్పులపై సోలార్ ప్యానెల్లను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీతో అందించబడతాయి.

అర్హత: 1. దరఖాస్తుదారు తప్పనిసరిగా భారతీయ పౌరుడై ఉండాలి. 2. సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇంటిని కలిగి ఉండాలి. 3. ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలి మరియు సౌర ఫలకాల కోసం గృహస్థులు మరే ఇతర సబ్సిడీని పొంది ఉండకూడదు.

అవసరమైన పత్రాలు: 1. గుర్తింపు రుజువు 2. చిరునామా రుజువు. విద్యుత్ బిల్లు. పైకప్పు యాజమాన్య ధృవీకరణ పత్రం

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ప్రయోజనాలు %డ% సబ్సిడీస్: ఈ పథకం 3కె డబ్లు సామర్థ్యం మధ్య సిస్టమ్లకు అదనపు సిస్టమ్ ఖర్చులో నలభై శాతం సబ్సిడీని అందిస్తుంది. సబ్సిడీని మూడు కిలోవాట్ల సామర్థ్యానికి పరిమితం చేశారు 3కే డబ్లు లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్లకు రూ.78,000/-సబ్సిడీ. యూనిట్ ఖర్చు ₹ 2,23,000, మార్జిన్ మనీ ₹ 23,000, సబ్సిడీ ₹ 78,000, బి.సి,లకు అదనంగా సబ్సిడీ ₹ 20,000 మరియు మిగిలిపోయిన కరెంట్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు ₹ 2.90 పై లకు కొంటారు, ఆరు నెల ఒకసారి ఇస్తారు.
ఈ కార్యక్రమమునకు శ్రీ బి బాలాస్వామి నగరపాలక సంస్థ, అనంతపురము కమిషనరు , శ్రీమతి. యస్.భవాని టెక్నికల్ ఎక్స్పర్ట్ ఐ బి, పి.కటమయ్య, సిటి మిషన్ మేనేజర్ , కమ్యూనిటి అర్గనైజర్స్, పట్టణ మరియు స్లమ్ సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ హాజరు కావడం జరిగింది.

తాడిమర్రి మండలంలో అభివృద్ధి దిశగా బీజేపీ కసరత్తు

తాడిమర్రి, సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
తాడిమర్రి మండలంలో మంగళవారం జరిగిన బీజేపీ మండల సమావేశంలో, రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బీజేపీ మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక మార్గదర్శకాలు అందజేశారు. ఈ సమావేశానికి మండల బీజేపీ అధ్యక్షుడు రాము అధ్యక్షత వహించగా, హరీష్ బాబు ప్రత్యేకంగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తవ్వడానికి మనందరం కృషి చేయాలి. ప్రజలకు నేరుగా లాభం చేకూరేలా ఆ పనులు పారదర్శకంగా కొనసాగాలని చూడాలి. ఏ ఏ గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి, పరిష్కార మార్గాలు సూచించడం బీజేపీ కార్యకర్తల ప్రధాన కర్తవ్యంగా భావించాలి. అలాగే, గ్రామస్థుల సమస్యలను సేకరించి, వాటిని మంత్రి కి నివేదించడం ద్వారా త్వరితగతిన పరిష్కారం సాధించాలన్నారు. ప్రతి కుటుంబానికి అభివృద్ధి సదుపాయాలను చేరవేయడం బీజేపీ లక్ష్యం అని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం తాడిమర్రి మండలం మర్రిమేకులపల్లి గ్రామానికి చెందిన పుల్లా నాయుడు మోకాళ్ల శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి కావడంతో ప్రత్యేక కార్యక్రమం కూడా నిర్వహించారు. చాలా సంవత్సరాలుగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతూ నడవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పుల్లా నాయుడు సమస్యను గుర్తించిన రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో బెంగళూరులోని వైదేహి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.
శస్త్రచికిత్స అనంతరం పుల్లా నాయుడు తిరిగి పూర్తిగా ఆరోగ్యవంతంగా కోలుకోవడంతో, ఈ సందర్భంగా తాడిమర్రి మండలంలోని బీజేపీ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున హరీష్ బాబు ప్రత్యేక శుభాకాంక్షల లేఖను అందజేశారు. ఆ లేఖలో మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ఇలా పేర్కొన్నారు:...
ప్రియమైన పుల్లా నాయుడు గారికి,
మీరు బెంగళూరులోని వైదేహి ఆసుపత్రిలో మోకాళ్ల శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేసుకుని సురక్షితంగా మీ ఇంటికి చేరుకున్నారని తెలిసి ఎంతో ఆనందంగా ఉంది. నా మీద నమ్మకంతో ధర్మవరం శాసనసభ్యుడిగా అవకాశం ఇచ్చిన మీలాంటి ప్రజలకు ఎంత సేవ చేసినా అది ఉడుతాభక్తి సాయమే. మీరు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా, సంతోషంగా జీవించాలని నా హృదయపూర్వక ఆకాంక్ష. మా సంస్కృతి సేవా సమితి ఎల్లప్పుడూ మీకు వెన్నుదన్నుగా ఉంటుంది.
సంపూర్ణ ఆరోగ్యంతో, ఆనందభరితమైన జీవితం గడపాలని కోరుకుంటున్నాను...ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, జిల్లా కార్యదర్శి పోతులయ్య, మండల అధ్యక్షులు రామ్మోహన, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, వైస్ ఎంపీపీ కృష్ణంరెడ్డి, వన్నూరు రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ఆత్మకూరు, సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్సీపీ శ్రేణులు మంగళవారం రోజున రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం సమీపాన ఉన్నటువంటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని పెద్ద ఎత్తున అన్నదాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీలు, ప్రెసిడెంట్లు, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘం నాయకులు, పార్టీ అభిమానులు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారికి ఘన నివాళు

రాప్తాడు, సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
రాప్తాడు ఈరోజు మాజీ వై.ఎస్.ఆర్.పార్టీ యమ్.యల్.ఏ.తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పత్రిక ముకంగా తెలుపుతూ మరపురాని మహానేత అపర భగీరదుడు సంక్షేమ ప్రదాత.. అభివృద్ధి విధాత. డా"వై. యస్. రాజశేఖరరెడ్డి గారి 16 వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి పార్టీ నాయకులతో కలిసి ఘన నివాళులు అర్పించిన సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి గారు..

జనం గుండెల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి రూపం సజీవంగానే ఉంది. చిన్నారి గుండెకు చిల్లుపడితే లక్షలాది రూపాయలు వెచ్చించి నిండు నూరేళ్ల జీవితాన్ని ఇచ్చిన మహానేత.. పండుటాకులకు పెద్ద కొడుకై వారి సంరక్షణ బాధ్యత తీసుకున్న ప్రజల మనిషి.. ప్రపంచమంత ప్రేమను దక్కించుకున్ననేత మన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారు. మా సంతోషంలో ఎప్పటికీ జీవించే ఉంటావు రాజన్న..
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల,గ్రామ అనుబంధ విభాగాలు అధ్యక్షులు,మరియు సభ్యులు వై.యస్.ఆర్.సీపీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం.ఎంపీడీవో భాస్కర్ రాయల్

శింగనమల, సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
సింగనమల మండల కేంద్రంలోని ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన నిర్వహించి జరిగిన సర్వసభ సమావేశం నిర్వహించినట్లు ఎంపీపీ యోగేశ్వరి తెలిపారు ఈ సందర్భంగా ఎంపీపీ యోగేశ్వరి మాట్లాడుతూ సమావేశం హాజరైన వివిధ శాఖల అధికారులతో సమస్యలపైన వివరించారు సింగనమల మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో నిన్న జరిగినటువంటి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కార్యక్రమంలో వీఆర్వో మరి వీఆర్ఏ హాజరు కాలేదని సర్వసభ సమావేశంలో గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ వినతి పత్రం అందజేశారు వాటిపైన చర్చించి సాయి అనంతరం మండల వ్యాప్తంగా ఉన్న అధికారులు సమయం పాలన పాటించి తమ అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో భాస్కర అధికారులకు పలికారు ఎవరైనా గ్రామ సచివాల అధికారులు సమయం పాలన పాటించుకున్న ప్రజలకు సక్రమంగా నిర్వహించకపోతే అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఉపాధి హామీ కూలీలకు త్వరలో పెండింగ్లో ఉన్న బిల్లులు కూలీల అకౌంటులకు జమ అవుతాయని అన్నారు మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో నాలుగు నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలు కాన్వెంట్ స్కూల్ కు పంపకుండా అంగన్వాడి స్కూల్ లకు పంపే పంపించాలని పది మంది కంటే తక్కువ మంది పిల్లలు ఉంటే అంగన్వాడి కేంద్రం తొలగిస్తారని అందువలన అంగన్వాడి కేంద్రాలకు పిల్లలని పంపించే విధంగా చూడాలని ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలితమ్మ అన్నారు ఆర్టికల్చర్ కింద మొక్కలు పెంచే దర్శిని పెంపకానికి రైతులకు సర్దునియుగం చేసుకోవాలని తెలిపారు సింగనమల మండల వ్యాప్తంగా పశువులకు వర్షాకాలంలో గొర్లకు పశువులకు గాలికుంటు వ్యాధులు కు గతంలో డబ్బులు కొన్ని తెచ్చుకొని ఇంజక్షన్లతో గాలికుంటు వ్యాధులు టీకాలు వేయించేవారు ప్రస్తుతం త్వరలో ఉచితంగా గాలికుంటు వ్యాధులు టీకాలు వేయించుకోవాలని వెటర్నీ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు రబీ సీజన్ సకాలంలో రైతులకు పంట దిగబడే రావాలంటే ప్రతి ఒక్కరూ రైతులు జిప్సం అందుబాటులో ఉంది రైతులు సద్దినం చేసుకోవాలని అగ్రికల్చర్ ఏవో పవన్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ వైస్ ఎంపీపీ విజయ ఐసీడీఎస్ సిడిపిఓ చల్ల లలితమ్మ అగ్రికల్చర్ ఏవో అన్వేష్ కుమార్ వెటర్నీ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఎంఈఓ నరసింహారాజు ఇంచార్జ్ విద్యుత్ ఏఈ విజయ్ కుమార్ పిహెచ్సి డాక్టర్ శంకర్ నాయక్ సింగల్ విండ్ ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మీనారాయణ నాయి బ్రాహ్మల రాష్ట్ర డైరెక్టర్ ఎం ఆదినారాయణ మైనార్టీ కాష్షన్ నెంబర్ అలీ భాష ఎంపీటీసీ రఘు రెడ్డి మొరార్జీ సర్పంచ్ దేగల లలితమ్మ సరోజమ్మ సర్పంచులు ఎంపిటిసిలు సచివాల సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

బొప్పాయి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కూడేరు, సెప్టెంబర్ 2 (అనంతప్రభ)
కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామ శివారులో ఉన్న బొప్పాయి పంట తోటను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.ఐఏఎస్ ఉద్యాన శాఖ అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షంలోనే 8 ఎకరాలలో సాగు చేసిన బొప్పాయి పంట తోటను సందర్శించి బొప్పాయి మార్కెటింగ్ విషయాలతో పాటు పంట సాగు చేసిన రైతుల ప్రస్తుత ఆర్థిక వాస్తవ స్థితిగతుల గురించి రైతులతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
ముఖ్యంగా ఓబయ్య అనే రైతు సాగు చేసిన బొప్పాయి పంటధర రేటు తక్కువగా ఉండడానికి కారణాలను తెలపాలన్నారు.
ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ అన్నిచోట్ల వర్షాల ప్రభావం అధికంగా ఉండడం వల్ల వ్యాపారులు బొప్పాయి కొనుగోలు చేయడం లేదని అలాగే ఉత్పత్తి కూడా ఎక్కువగా ఉన్న కారణంగా ఆశించిన మేరకు ధర రేటు లభించడం లేదని రైతుకలెక్టర్ కు తెలిపారు.సీజన్ సమయంలో ఢిల్లీ ఆగ్రా కలకత్తా బొంబాయి చెన్నై వరకు కూడా మార్కెటింగ్ సదుపాయాలు ఉండేవని ప్రస్తుతం వర్షాకాలంలో ఈ పంట రైతులు నష్టపోవాల్సి వస్తున్నదని రైతు ఓబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లాకలెక్టర్ స్పందిస్తూ బొప్పాయి పంట సాగుకు మంచి మార్కెట్ సౌకర్యం కల్పించేవిధంగాప్రత్యామ్నాయ చర్యలను ప్రణాళికాబద్ధంగా తీసుకుంటామని అన్ని విధాల ప్రభుత్వ పరంగా ఆదుకునే విధంగా తనవంతుగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఆ రైతుకు ఆత్మ విశ్వాసం కల్పించి భరోసా ఇచ్చారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారులతో త్వరలో ఈ విషయమై సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకునే విధంగా నిర్ణయిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి, ఏపీ డి ధనుంజయ, మండల తాసిల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కుల్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

నూతన బేసిక్ ప్లాన్ తో బిఎస్ఎన్ఎల్ ఫైబర్ టీవీ నెట్వర్క్

- కేవలం 400 రూపాయలకే ట్రిపుల్ ప్లే (ఎఫ్ టి టి హెచ్) ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్
- 400ం ఉచిత ఛానెల్ తో పాటు 44 తెలుగు పే ఛానల్ ను వీక్షించవచ్చు



అనంత సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ 400 ల రూపాయలకే కొత్త ట్రిపుల్ ప్లే (ఎఫ్ టి టి హెచ్) ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్ ను ప్రవేశపెట్టింది. స్థానిక కేబుల్ ఆపరేటర్లు (ఎల్ సి ఓ) నుండి ఈ ప్లాన్ కు మంచి స్పందన లభిస్తోంది. కొంతమంది కేబుల్ ఆపరేటర్లు బిఎస్ఎన్ఎల్ లో భాగస్వామి (టిప్) గా నమోదు చేసుకుని ఇప్పటికే (ఎఫ్ టి టి హెచ్) సేవలను ప్రారంభించారు. ప్రస్తుత భాగస్వాములు కూడా ఈ సేవలను అందించవచ్చు. ఇందులో 20 (మెగా బిట్స్ ఫర్ సెకండ్) వేగంతో అపరిమిత ఇంటర్నెట్, అపరిమిత వాయిస్ కాల్స్ మరియు 400ం ఉచిత ఛానెల్ తో పాటు 44 తెలుగు పే ఛానెల్ లను వీక్షించవచ్చు. అంతేకాకుండా 9 (ఓ టి టి ఎస్) కూడా ఇందులో ఉన్నాయి. ఇంటర్నెట్ మరియు టీవీ చానళ్లను పొందడానికి 140 రూపాయలతో ఫ్రీ పెయిడ్ రీఛార్జ్ తప్పనిసరిగా చేసుకోవాలి. డిజిటల్ అగ్రిమెంట్ కోసం 500 రూపాయలను మాత్రమే చెల్లించి బిఎస్ఎన్ఎల్ లో భాగస్వామి (టిప్) గా నమోదు చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో (ఓఎల్టి) కనెక్టివిటీకి ఎటువంటి చార్జులు చెల్లించవలసిన అవసరం లేదు మరియు పట్టణ ప్రాంతాల్లో రూ.2500ంజీఎస్టీ మాత్రమే చెల్లించాలి. బిఎస్ఎన్ఎల్ లో భాగస్వామి (టిప్) గా ఉంటూ (ఎఫ్ టి టి హెచ్) సేవలను అందిస్తూ చాలామంది జీవనోపాధి పొందుతున్నారని తెలియజేయడానికి హర్షిస్తున్నాము. ఆసక్తి గల ఆపరేటర్లు బిఎస్ఎన్ఎల్ లో భాగస్వామి (టిప్) గా నమోదు చేసుకోవడానికి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అనంతపురంలోని (పీజీఎం) కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చని టెలికాం ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ షేక్ మజీబ్ షాషా తెలియజేశారు.

సింగంపల్లి లో మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి

ఆత్మకూరు, సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామంలో మంగళవారం రోజున దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వైసీపీ నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాని కి వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణు ఘనగ నివాళులర్పించారు.

నూతన డిజిటల్ చాట్ వేయడంలో నిర్లక్ష్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
ఉరవకొండ ఆర్టీసీ డిపో లో డిజిటల్ చార్ట్ వేయడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని మంగళవారం డిపో అధికారులకు కార్మిక పరిషత్ అసోసియేషన్ వినిత పత్రం అందజేశారు. తమ సమస్యల పరిష్కరించకపోతే ఈ నెల 7,8 తేదీలలో నల్ల బ్యాడ్జీలతో ఆందోళన చేస్తామని కార్మిక సంఘాలు హెచ్చరించారు. ఈనెల 15, 16 తేదీలలో జరుగుతున్న గేట్ సమావేశానికి ప్లేయింగ్ కార్డులతో నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం అసోసియేషన్ నాయకులు వెంకటేశులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

మహానేత వైయస్సార్ కు విడపనకల్లు వైసీపీ నాయకులు ఘన నివాళులు

ఉరవకొండ, సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
విడపనకల్ మండల కేంద్రంలోనే బస్టాండ్ ఆవరణలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్దకు మండల కేంద్రంతో పాటు,వివిధ గ్రామాల వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేరుకొని దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి,మహానేత,స్వర్గీయ,డాక్టర్ వైయస్సార్ కు 16వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైయస్సార్ ప్రజలకు అందించిన పలుసంక్షేమ పథకాల గురించి,ఆయన చేసిన సేవలు గురించి స్మరించుకున్నారు. జోహార్ వైయస్సార్,అమరహే వైయస్సార్ అని నినాదిస్తూ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి,భరత్ రెడ్డి,మండల వైసీపీ ఉపాధ్యక్షుడు బోయ నాగేంద్ర,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న,భీమ్రావు,మస్తాన్,గిరిబాబు, జనార్దన్ రెడ్డి,డిష్ వెంకటేష్,ఉమాశంకర,లతీఫ్, జగదీష్, హావలిగి రఘు,గోపాల్, శ్రీరాములు, లాయర్ శ్రీనివాసులు,మలాపురం రామాంజనేయులు,శేఖర్,ఓబులేష్ మడకశిర,ఉలిగన్న,లాలప్ప,మహేష్, ఆంజనేయులు, కరకముక్కల రామన్న తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో నేడు ప్రజలకు అందుబాటులో మంత్రి శ్రీమతి సవితమ్మ

పెనుకొండ, సెప్టెంబర్ 2 (అనంత ప్రభ)
03:09:2025 బుధవారం ఉదయం 10 :00 గంటల నుండి సాయంత్రం 04 :00 వరకు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖల మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ పెనుకొండ లోని క్యా%శీ%పు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. కావున ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాము..